www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 20 నవంబర్ 2024
5
అన్నమయ్య

108 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

108 ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ 108 సిబ్బంది 108 వాహనం వద్ద నిల్చొని నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 108 ఉద్యోగుల సమస్యలను ఈ నెల 11లోపు పరిష్కరించకపోతే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 25 నుంచి మండల కేంద్రాల్లో సమ్మెలోకి దిగుతామన్నారు. ఈ కార్యక్రమంలో పైలెట్లు మహేష్, రమేష్, శ్రీనాథ్, ఇఎంటి నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న 108 ఉద్యోగులు

ఒడిఎఫ్ రహిత జిల్లాగా రూపొందించాలి

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

ప్రజాశక్తి-రాయచోటి

అన్నమయ్య జిల్లాను ఒడిఎఫ్ రహిత జిల్లాగా రూపొందించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ హాలులో గ్రామీణ నీటిపారుదల శాఖ, పంచాయతి శాఖల ఆధ్వర్యంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుధ్యం, పరిశుభ్రత అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని అన్నారు. మంగళవారం నుంచి డిసెంబర్ 10 వరకు మన మరుగుదొడ్డి- మన గౌరవం నినాదంతో 'మరుగుదొడ్డి వాడుదాం ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం' అనే నినాదంతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ, పంచాయతీ వారీగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మరుగుదొడ్ల మరమ్మతుల కార్యాచరణను నిర్వహించడం, వ్యక్తిగత, కమ్యూనిటీ మరుగుదొడ్లను సుందరీకరించడం, పారిశుధ్య వీరులను గుర్తించి సన్మానించాలని అధికారులకు సూచించారు. గతంలో పది పదిహేను సంవత్సరాల క్రితం మరుగుదొడ్ల వాడటం తక్కువగా ఉండేదిన్నారు. అందువల్ల అన్నమయ్య జిల్లా, పూర్వపు చిత్తూరు జిల్లా పరిధిలో డయేరియా కేసులు అధికంగా వచ్చేవని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రోత్సహిస్తూ నిధులు విడుదల చేయడంతో పాటు ప్రజలందరూ మరుగుదొడ్లను ఉపయోగించుకునేలా అందరినీ భాగస్వాములను చేసినట్లు తెలిపారు. మన మరుగుదొడ్డి- మన గౌరవం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో బహిరంగ మల విసర్జన లేకుండా చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులందరూ సమన్వయంతో బహిరంగ మలవిసర్జనను కట్టడి చేయాలని ఆదేశించారు. మరుగుదొడ్ల వాడకంలో నీటి లభ్యత ముఖ్యమని, ప్రతి మరుగుదొడ్డికి నీటి సరఫరా ఉండేలా అధికారులు కృషి చేయాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి వారందరికీ వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని తెలిపారు. జిల్లాలో ఇంకను వ్యక్తిగత లేదా సామూహిక మరుగుదొడ్లు వాడని వర్గాలు , ప్రాంతాలపై దృష్టి పెట్టి మరుగుదొడ్ల ప్రాముఖ్యతపై అవగాహన పెంచి ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు ఉపయోగించేలా అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులకు ఈ అంశంపై అవగాహన కల్పిస్తే తద్వారా వారి తల్లిదండ్రులు కూడా మరుగుదొడ్ల వాడకం పై అవగాహన పెంచుకుంటారని చెప్పారు. ఐసిడిఎస్, వైద్యశాఖ, డిఆర్‌డిఎ, డ్వామా అధికారులు వారి పరిధిలో మరుగుదొడ్ల వాడకంపై విస్తృత అవగాహన కల్పించాలనిపేర్కొన్నారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా 1400 మందికి మంజూరు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు కలెక్టర్ అందజేశారు. పారిశుధ్య కార్యక్రమాలలో బాగా కృషి చేసిన గ్రామీణ, పట్టణ ప్రాంత పారిశుధ్య వీరులను అధికారులతో కలిసి కలెక్టర్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇ ప్రసన్న కుమార్, డిపిఒ బాలకృష్ణారెడ్డి, డ్వామా పీడీ వెంకట రత్నం, జిఎస్‌డబ్ల్యుఎస్ అధికారి లక్ష్మీపతి, డియంహెచ్ఒ డా.కొండయ్య, డిఆర్‌డిఎ, ఐసిడిఎస్ పీడీలు సత్యనారాయణ, రమాదేవి, డిఇఒ సుబ్రమణ్యం, సమాచార శాఖ డిపిఆర్ఒ పురుషోత్తం, మున్సిపల్ కమిషనర్ వాసుబాబు, అధికారులు పాల్గొన్నారు.

మహిళకు మరుగుదొడ్డి మంజూరు పత్రాన్ని అందిస్తున్న కలెక్టర్ శ్రీధర్

మార్కెట్ యార్డ్‌ను అభివృద్ధిలోకి తేవాలి

- ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్ర

ప్రజాశక్తి- రాయచోటి టౌన్

రాయచోటి పట్టణం నడిబొడ్డులో ఉన్న మార్కెట్ యార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.రామచంద్ర డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డును రైతు సంఘ నాయకులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా అయన మాటాడుతూ మసాపేటలోని ప్రజలు రైతుల సౌకర్యార్థం నిర్మించిన మార్కెట్ యార్డ్ నేడు ప్రహరీ లేక అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా తయారైందని అన్నారు. అధికారులు అలసత్వం వీడి వెంటనే ప్రహరీ నిర్మించి రక్షణ గేటు ఏర్పాటు చేయాలన్నారు. యార్డు ప్రయివేట్ వ్యక్తుల ఆక్రమణలోకి వెళ్లకుండా వ్యవసాయ ఉత్పత్తులు చేయడం, రైతుల నుంచి కొనుగోలు అమ్మకం వంటివి చేయక పోవడంతో అభివృద్ధి అటకెక్కిందని అన్నారు. యార్డ్ కేవలం పశువుల సంతగా మాత్రమే ఉపయోగిస్తే ప్రభుత్వానికి ఆదాయం రాకపోవడమే గాక రైతుల పండ్లు, కాయలు నిల్వ చేయక రూ.లక్షలతో నిర్మించిన శీతల గిడ్డగులు నిరూపయోగంగా ఉన్నాయని, పాలకుల వైఫల్యమే దీనికి కారణమన్నారు. గోడ నిర్మానానికి గుత్తేదారులు ముందుకు రాకపోతే ప్రభుత్వం గోడ నిర్మాణ వ్యయం పెంచైనా గోడ నిర్మించాలని లేకపోతే కోట్లాది రూపాయల యార్డు రోజు రోజుకు అన్యాక్రాంతమయ్యే అవకాశం ఉందన్నారు. పిచ్చి మొక్కలు ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు.కొత్తపేటలోని రైతుబజార్‌ను పూర్తి స్థాయి వినియోగంలోకి తెచ్చి ప్రయివేట్ వ్యాపారులు దళారుల అక్రమార్జనకు కళ్లెం వేసి రైతులకు ప్రజలకు బాసటగా నిలవాలని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యకుడు కె.నాగబసిరెడ్డి, రామాంజులు, మహేష్ పాల్గొన్నారు.

మార్కెట్ యార్డును పరిశీలిస్తున్న రైతుసంఘం నాయకులు

పెద్దదర్గాలో వైఎస్.షర్మిల ప్రత్యేక ప్రార్థనలు

పెద్దదర్గాలో పూలచాదర్ సమర్పిస్తున్న షర్మిల

ప్రజాశక్తి - కడప

పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల మంగళవారం కడప నగరంలో ప్రసిద్ధిగాంచిన అమీన్‌పీర్ పెద్దదర్గాను దర్శించుకున్నారు. దర్గాలో షర్మిలకు దర్గా సంప్రదాయం ప్రకారం నిర్వాహకులు స్వాగతం పలికారు. ఆమె దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా ఆవరణంలో షర్మిల పూలమాల వేసి, సజ్జదా నషీన్ ఆశీర్వాదం స్వీకరించారు. రాష్ట్ర ప్రజల శాంతి, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. దర్గా పవిత్రతను గురించి ఆమె ప్రశంసిస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక కేంద్రాలు ప్రజల మధ్య సోదరత్వం, సఖ్యతను పెంపొందించడంలో కీలకంగా ఉంటాయని తెలిపారు. అమీన్‌పీర్ దర్గా నిర్వహించే లంగర్ (ఉచిత భోజన వసతి), ఉచిత వైద్య సేవలు పేదల కోసం చేస్తున్న సేవలను ప్రశంసించారు. ప్రతి ఒక్కరి సంక్షేమానికి దర్గా నిర్వాహకులు తీసుకుంటున్న జాగ్రత్తలను హర్షించారు. ఈ సందర్శనలో సూఫీ సంతుల జీవన గాధలు, వారి త్యాగాలు, మానవత్వం గురించి మాట్లాడారు. అందరూ ఈ ఆదర్శాలను తమ జీవితాల్లో పాటించాలని సూచించారు. మనసులో మానవత్వం, మత సామరస్యానికి మించినదేమీ లేదని తెలిపారు. ఈ పవిత్ర స్థలం అందరికీ ఆధ్యాత్మికతను పెంపొందించి, సమాజం కోసం సేవ చేసేందుకు ప్రేరణగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఎన్.డి.విజయ జ్యోతి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు అఫ్జల్‌ఖాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీఖాన్, కడప అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త బండి జకరయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి సుమంత్ కుమార్, పులివెందుల, ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు, కమలాపురం, కడప నియోజకవర్గాల సమన్వయకర్తలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఝాన్సీలక్ష్మీబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఘనంగా ఝాన్సీలక్ష్మీబాయి జయంతి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

దేశం కోసం పోరాడిన పరాక్రమ వంతురాలు ఝాన్సీలక్ష్మీబాయి అని జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభుచరణ్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఝాన్సీలక్ష్మీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీలక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుచరణ్ మాట్లాడుతూ 1828 నవంబరు 19న ఆమె జన్మించారని, ఆమె అసలు పేరు మణికర్ణిక అన్నారు. బ్రిటీష్ వారిపై యుద్ధం ప్రకటించి, యుద్ధంలో విరోచితంగా పోరాడి వీరస్వర్గం పొందారన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయురాలు నాగసునీత, వేదవాణి, పుష్పలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

ప్రజాశక్తి-రాయచోటి

అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లా డుతూ గత ఎన్నికల ప్రచార సమయంలో ముఖ్యమంత్రి వడ్డెరలకు ఇచ్చిన ఎస్‌టి హామీ లేవనెత్తడంపై ఎఐప వడ్డెర మేధావులఫోరం రాష్ట్ర కన్వీ నర్ కె.జీవానందం సంతోషం వ్యక్తం చేశారు.అంతేకాకుండా ఒడ్డెరజాతి ఐకాన్ తొలితరం స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న జన్మది నాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని కోరడాన్ని ఆయన అభినందించారు. గతంలో బిసి గర్జన సభలో ఒకే వేదికపై పవన్ కల్యాణ్ , చంద్రబాబు మాట్లాడుతూ బండలు కొట్టు కుంటూ మట్టిపనిచేస్తూ దుర్భర జీవితాలను గడుపు తున్న వడ్డెరల ఎస్‌టి హోదా కలను అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేరుస్తామన్న హామీని నెరవేర్చాలని ఆమె శాసన సభవేదికగా సభాపతి ద్వారా ప్రభుత్వాన్ని కోరారని అన్నారు. ఇప్పటివరకు మూడు దఫాలుగా విడుదల చేసిన నామినేటెడ్ పదవుల్లో వడ్డెర్లకు ఒక్కటి కూడా కేటాయించకపోవడంపై కూడా చాలా అసం తృప్తితో ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా వడ్డెరల సమస్యలను గుర్తించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

అటవీ భూమి బదలాయింపు వేగంగా పూర్తిచేయాలి

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో వివిధ అభివృద్ధి పథకాల నిమిత్తం పొందిన అటవీ భూములకు పరిహారంగా భూమి బదలాయింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పథకాల నిమిత్తం పొందిన అటవీ భూములకు పరిహారంగా భూమి బదలాయింపు చేయు అంశంలో జాయింట్ కలెక్టర్, జిల్లా ఫారెస్ట్ అధికారి, సబ్ కలెక్టర్లు, ఆర్డీవో, తహశీల్దార్లు, సర్వేయర్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అభివృద్ధి పథకాల నిమిత్తం జిల్లాలో అటవీ భూములను సేకరించడం జరిగిందని ఇందుకు బదులుగా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు తిరిగి అటవీ శాఖకు భూమి బదులాయింపు చేయు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రహదారులు, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, కాలువలు, మైనింగ్, ఆలయాలు తదితరాల నిమిత్తం అటవీ భూములను సేకరించినట్లు తెలిపారు. సేకరించిన భూములకు బదులుగా వేరేచోట తిరిగి అటవీశాఖకు భూములను స్వాధీనం చేయాల్సి ఉందని పేర్కొన్నారు. జిల్లాలో 38 బ్లాక్ లలో భూమి బదలాయింపు అంశం పెండింగ్ ఉందన్నారు. భూమి బదలాయింపుకు సంబంధించి 80 శాతం డాక్యుమెంట్స్ సిద్ధంగా ఉన్నాయని ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్ వివరించారు. మిగిలిన వాటికి కూడా సరైన ధ్రువపత్రాలతో ప్రతిపాదనలు త్వరగా సిద్ధం చేయాలని సంబంధిత తహశీల్దార్లను ఆదేశించారు. మొత్తం 38 బ్లాక్ లకు సంబంధించి నోటిఫికేషన్ రెడీ చేసి అటవీ శాఖకు స్వాధీనం పరచడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలను త్వరితగతిన పంపాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, అటవీ అధికారి జగన్నాథ్ సింగ్, మదనపల్లి, రాజంపేట సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, డిఆర్ఒ మధుసూదన్ రావు, ఆర్డీవో శ్రీనివాస్, సర్వే శాఖ ఎడి భరత్ కుమార్, తహశీల్దారులు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

24న నెలనెలా సీమ సాహిత్యం

ప్రజాశక్తి-కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా 138వ సదస్సును ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ 138వ సదస్సులో 'మధురాంతకం రాజారాం జీవితం-సాహిత్యం' అనే అంశంపై కడప ప్రభుత్వ పురుషుల కళాశాల తెలుగుశాఖాధ్యక్షులు డాక్టర్ కె.ఎస్.సుందరేశ్వర రావు ప్రసంగిస్తారని తెలిపారు.

చలో పలమనేరును విజయవంతం చేయండి

ప్రజాశక్తి-వాల్మీకిపురం: ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర నష్టం జరిగిందని, నష్టంపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 23న హలో మాల చలో పలమనేరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు శివయ్య అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో హలో మాల చలో పలమనేరు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న పలమనేరులో జరిగే హలోమాల కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాలమహానాడు మండల అధ్యక్షులు నాగార్జున, నాయకులు సుధాకర్, వెంకటస్వామి, శ్రీనివాసులు, ప్రవీణ్, అశోక్, రమణ, కమలాకర్, ప్రభాకర్, దిలీప్ పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది

ప్రజాశక్తి - రాయచోటి టౌన్ : సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని అమానత్ సేవా సొసైటీ అధ్యక్షుడు షేక్ అతావుల్లా పేర్కొన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ప్రధాన ఉపాధ్యాయులు షౌకత్ అలీని దఫేదార్ పల్లి ఉర్దూ పాఠశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రధాన ఉపాధ్యాయుడు షౌకత్ అలీ సిఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. నేటి విద్యార్థులను రేపటి బావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యా యులదే అన్నారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు ఇనాముల్లా, రియాజ్‌భాషా, ముల్లంటి సలీం, అమీర్ ఖాన్, ఖలీల్ బేగ్, పాఠ శాల ఉపాధ్యాయులు సిబక్తుల్లా, నజీర్ బాషా పాల్గొన్నారు.

సీమ చిన్నోడు 'పులికంటి' : 'మూల'

ప్రజాశక్తి-కడప అర్బన్ : రాయలసీమ చిన్నోన్ని రాళ్ల మద్దె బతికే వాన్ని అంటూ చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు వేల సభా వేదికల్లో గొంతెత్తి పాడి అందరి మన్ననలు అందుకున్న ప్రజ్ఞాశాలి పులికంటి కృష్ణారెడ్డి అని జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. మంగళవారం రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో జిల్లా రచయితల సంఘం పులికంటి 17వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ నటుడిగా, రచయితగా, కవిగా, నాటక కర్తగా, బుర్రకథ గాయకుడిగా పులికంటి బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మధురకవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, కవి రామాంజనేయులు, విశ్రాంత హిందీ అధ్యాపకులు, పరిశోధకులు కల్లూరు బాల ఎల్లారెడ్డి, శివరాం పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

సత్సంగ్ ఫౌండేషన్, స్వాస్థ్య హాస్పిటల్ సౌజన్యంతో తట్టివారిపల్లె సర్పంచ్ దీపా వేమారెడ్డి సహాయ, సహకారంతో మంగళవారం తట్టివారిపల్లె సచివాలయంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య పరీక్ష శిబిరానికి స్పందన లభించింది. తట్టివారిపల్లె చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరానికి వచ్చిన వారందిరికి స్వాస్థ్య ఆస్పత్రి నుంచి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దీపావేమారెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతను ఇస్తామన్నారు. గ్రామంలో మెరుగైన పారిశుధ్య చర్యలు చేపట్టామని, రాబోయే రోజుల్లో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు అండగా నిలుస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఎంఒ డాక్టర్ ఉమేష్, డాక్టర్ చిద్విలాస్, స్వాస్థ్య ఆస్పత్రి సిబ్బంది, ఫీల్డ్ ఆఫీసర్ పవన్, ముంబై దుర్గా పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి హాజరైన డాక్టర్లు, నిర్వాహకులు

మాట్లాడుతున్న తహశీల్దార్ భీమేశ్వరరావు

రేషన్ డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి-పీలేరు

చౌక డిపోల డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వినియోగదారులకు రేషన్‌ను సక్రమంగా అందించాలని అందించాలని తహశీల్దారు ఎం.భీమేశ్వరరావు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో చౌక దుకాణాల నిర్వహకులు, ఎండియు వాహనదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ప్రతి నెలా 1 నుంచి 18వ తేదీ వరకు ఎండిఒ వాహన నిర్వాహకులు తమకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వినియోగదారులకు సేవలు అందించాలని అన్నారు. ఇష్టం లేని వారు తమకు కేటాయించిన వాహనాలను తిరిగి తమకు అప్పగించి విధుల నుంచి తప్పుకోచ్చన్నారు. ఈనెల చౌక డిపోల ద్వారా వినియోగదారులకు బియ్యం, జొన్నలు, రాగులు, కందిపప్పు, పంచదార అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. డీలర్లు కందిపప్పు కేజీ రూ.67కు, చక్కెర అర్థ కేజీ రూ.17 వంతున విక్రయించాలని ఆదేశించారు. వినియోగదారుల నుంచి తమకు ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తగా చౌక దుకాణాలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సురేంద్ర రెడ్డి, పసుపులేటి వెంకటరమణ మాట్లాడుతూ లాక్‌డౌన్ సమయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధికారులు తమ నుంచి గోనె సంచులు తీసుకువెళ్లారని, ఇంతవరకు వాటికి చెల్లించాల్సిన నగదును, బకాయి ఉన్న డీలర్ల కమిషన్లు చెల్లించలేదని అన్నారు. తమకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించి ఆదుకునేలా ప్రభుత్వానికి ప్రతిపాదించాలని తహశీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గోదాము డిటి అనిత, సిఎస్‌డిటి విజయ్‌కుమార్, డీలర్లు, వాహనాల నిర్వాహకులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి సిఎం నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని టిడిపి మండల అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మురేవాండ్లపల్లిలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాల్సిన బాధ్యత టిడిపి కార్యకర్తలపై ఉందన్నారు. ఇప్పటికే ఉచిత గ్యాస్ పథకం అమలులో ఉందని, ఈ పథకాన్ని నిరుపేదలకు చేర్చాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పీలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.

ఫార్మసీ కళాశాలలో పిల్ పజిల్ నిర్వహణ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసీ ఉత్సవాల సందర్భంగా మంగళవారం పిల్ పజిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 170 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి విద్యార్థి బల్లపై ఉంచిన ఔషధాలు, వాటి తయారీ విధానం, మందు, మోతాదు, మార్కెట్ బ్రాండ్ నేమ్, జనరిక్ నేమ్ ఉపయోగాలు, వృద్ధులకు ఉపయోగించు అవసరాలపై ప్రత్యేక పజిల్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ పజిల్ ద్వారా విద్యార్థులు మార్కెట్‌లో డ్రగ్ స్టోర్స్ లో ఔషధ పలు కంపెనీల పేర్లను, ప్రతి కంపెనీ ఉపయోగించు రకరకాల ఔషధమూలికలపై విద్యార్థులకు అవగాహన పెరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత తెలిపారు.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ డి.గిరిరాజ శేఖర్, డాక్టర్ ఎం.ప్రమోద్‌కుమార్ ఇతర సహకార సిబ్బంది నిర్వహించారు. కళాశాల యాజమాన్యం కార్యదర్శి డాక్టర్ సి.గంగిరెడ్డి, కోశాధికారి సి.అభిషేక్ రెడ్డి, వైస్ చైర్మన్ సి.ఎల్లారెడ్డి మరియు చైర్మన్ డాక్టర్ సి.రామచంద్ర రెడ్డి కార్యక్రమం నిర్వహణను అభినందించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

పజిల్ నిర్వహిస్తున్న విద్యార్థిని

'ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత'

గాలివీడు : సర్వే రాళ్లపై అక్షరాలు తొలగిస్తున్న పనిని పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి-గాలివీడు/చిన్నమండెం

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ శ్రీధర్ చామకూరి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం గాలివీడు, చిన్నమండెం ఎంపిడిఒ కార్యాలయాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయంలో సిఎంఒ, పిజిఆర్ఎస్ దరఖాస్తులు, రెవెన్యూ సేవలల్లో భాగంగా మ్యుటేషన్లు, చుక్కల భూములు, ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్, విద్యార్థులకు అపార్ ఐడి జనరేషన్, హౌసింగ్ జియో ట్యాగింగ్, ఎన్‌సిపిఐ బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింక్ తదితర అంశాలలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిఎంఒ, పిజిఆర్ఎస్‌లో అందిన ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లాలన్నారు. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి నిష్పక్షపాతంగా విచారణ చేసి పారదర్శకంగా పరిష్కరించాలని ఆదేశించారు. హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్, ఆధార్ లింకేజీపై సంబంధిత అధికారులతో సమీక్షించి, పనుల్లో వేగం పెంచాలని, పురోగతిని మెరుగుపరచాలని ఆదేశించారు. మండలంలో గృహ నిర్మాణ పురోగతికి సంబంధించి పలు సూచనలు చేశారు. గ్రామాల వారీగా, దశల వారీగా ఎల్ఎల్, బిబిఎల్, బిఎల్, ఆర్ఎల్, ఆర్సి స్థాయిల్లో గృహ నిర్మాణం ప్రగతిపై సమీక్షించి, లబ్ధిదారులను చైతన్యపరచడం ద్వారా పురోగతిని మెరుగుపరచాలని సూచించారు. విద్యార్థుల అపార్ ఐడి జనరేషన్‌కు సంబంధించి పనిని వేగవంతం చేయాలని ఆదేశించారు. వీఆర్వో, పంచాయతీ సెక్రెటరీ వారి పరిధిలోని ప్రతి కాలేజీ, స్కూల్ తప్పనిసరిగా సందర్శించాలన్నారు. పనిని వేగవంతం చేయడానికి పాఠశాలలు, కళాశాలల నుండి అపార్ పూర్తి చేయని డేటాను పొంది ఎంతమందికి ఐడి జనరేట్ అయింది, ఎంతమందికి కాలేదన్న వివరాలు తెలుసుకొని, ఎవరికైతే డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ లేక ఇంకనూ అపార్ ఐడి జనరేట్ కాలేదో అలాంటివారికి పంచాయతీ సెక్రటరీలు రికార్డు మేరకు లేట్ బర్త్ సర్టిఫికేట్ ఇవ్వాలని పేర్కొన్నారు. రీ సర్వేలో భాగంగా గత ప్రభుత్వ హయాంలో సరిహద్దు, సర్వే రాళ్లపై ఉన్న చిత్రాలను, అక్షరాలను పూర్తిగా తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గాలివీడు వన్ మండల పరిధిలోని ఫకీర్రెడ్డిగారిపల్లి సర్వే నెంబరు 1051లో దారి సమస్యకు సంబంధించి పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తు పరిష్కారం అంశంలో క్షేత్రస్థాయిలో కలెక్టర్ స్వయంగా పర్యటించి అర్జీదారులతో మాట్లాడారు. దరఖాస్తుకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి విచారణ చేశారా లేదా, సమస్య ఏమిటి, దాని పరిష్కారానికి తీసుకున్న చర్యలను గురించి అర్జీదారులు, అధికారులతో కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దారి సమస్యకు సంబంధించి రెవిన్యూ మ్యాపులను పరిశీలించారు. వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని పట్టా భూమి నుంచి కాకుండా రికార్డుల మేరకు పాత దారి చూపించి సమస్య పరిష్కారం చేయాలని సూచించారు. ఆధార్ కేంద్రాల్లో నిర్దేశించిన దానికన్నా ఎక్కువ ఫీజు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని ఆధార్ కేంద్ర నిర్వాహకులకు సూచించారు. నాణ్యతలో రాజీ పడకుండా సీసీ, బీటీ రోడ్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పల్లె పండుగలో భాగంగా వండాడి గ్రామపంచాయతీ తూర్పు పల్లె హరిజనవాడలో 280 మీటర్లు, 3 మీటర్ల వెడల్పుతో రూ.10 లక్షలు అంచనాతో నిర్మించిన సిసి రోడ్డును కలెక్టర్ పరిశీలించారు. గొర్ల ముదివేడు నుంచి వండాడి గ్రామం వరకు 1.6 కిమీల మేర రూ.కోటి అంచనా ఖర్చుతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు ను నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. రోడ్ల నిర్మాణ నాణ్యతలో ఎక్కడా రాజీపడరాదని పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులతో కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్వే శాఖ ఎడి భరత్ కుమార్, హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్‌డిఎ పీడి సత్యనారాయణ, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, వీఆర్వోలు, హౌసింగ్ ఇంజనీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎంఇఒలు, ఎపిడిలు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న అతికారి కృష్ణ

'చిల్లపల్లి'ని కలిసిన అతికారి కృష్ణ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు ఎపి మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆయనతోపాటు కె.ఎస్.నరసింహ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్ గ్లాసులు వితరణ

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని గలావాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు రాగి జావా, మంచినీరు తాగడానికి గ్రామ సర్పంచ్ సిద్ధు, హర్షిమా దంపతుల ఆధ్వర్యంలో 50 స్టీలు గ్లాసు లను విద్యార్థులకు వితరణ అందించారు. ఈ సందర్భంగా సిద్ధు మాట్లాడుతూ పిల్లలకు అవసరమైన ఏ సామగ్రి అయినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు రమణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న సర్పంచ్ దంపతులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు పాఠశాల ప్రగతికి సహకరించాలని పేర్కొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

ప్రజాశక్తి-పుల్లంపేట

ప్రపంచ టాయిలెట్ డే పురస్కరించుకొని స్థానిక సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రజలు సచివాలయ సిబ్బంది విద్యార్థులతో పుల్లంపేట బస్టాండ్ కూడలిలో మానవహారంతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ చేతుల మీదుగా కార్మికులకు నిత్యావసర వస్తువులు, సబ్బులు, షాంపులు అంద జేశారు. అనంతరం పంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవ అత్యద్భుతమని మహోంచకూడదని, గ్రామం పచ్చదనం పరిశుభ్రతగా ఉన్నప్పుడే మండలం, జిల్లా, రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తాయన్నారు. కార్మికులకు పనికి తగ్గ వేతనం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎం. శ్రీధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ముత్యయ్య, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు. **రామసముద్రం :** పారిశుద్ధ్య కార్మికులతోనే స్వచ్ఛ సమాజం సాధ్యమని ఎంపిడిఒ భాను ప్రసాద్, మండల టిడిపి అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. అంతర్జాతీయ మరుగుదొడ్ల దినోత్సవం పురస్కరించుకొని గువ్వలవారిపల్లిలో పారిశుధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్మికులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నిత్యం కాలువలు రోడ్లు శుభ్రం చేస్తూ గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం కష్టపడుతుంటారని కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మునుస్వామి నాయక్, సచివాలయ సిబ్బంది హను మంతు, భాస్కర్ పాల్గొన్నారు.

బోధన సులభ పద్ధతిలో చేయాలి

ప్రజాశక్తి-నందలూరు

ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థిస్థాయికి తగ్గట్టు బోధన చేసి సులభ పద్ధతిలో పాఠ్యాంశాలను నేర్పించాలని నందలూరు హైస్కూల్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు షేక్ రౌఫ్ బాషా కోరారు. మండలంలో పనిచేస్తున్న ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై తీవ్రమైన ఒత్తిడి ఉందని, అయినా కూడా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు కష్టపడి వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తున్నారని తెలిపారు. శిక్షణ లో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో ఆచరించాలని అన్నారు. కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

చెరువులను ఆక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి-రామాపురం

మండలంలో చెరువులు, కుంటలను ఆక్రమిస్తేకఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ రామాంజనేయులు పేర్కొన్నారు. మండలం హసనాపురం పంచాయతీ చింత ల వాండ్లపల్లి సమీపంలో ఉన్న కుంటాను కొందరు వ్యక్తులు ఆక్రమించడంతో మంగళ వారం ఆర్ఐ, విఆర్ఒ సిబ్బంది వెళ్లి ఆక్రమణలో ఉన్న కుంటను పరిశీలించి కుండలో వేసిన హద్దులనుతొలగించారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటి వారైనా చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కబ్జాదారులను కఠినంగా శిక్షించాలి : 'గాజుల'

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని హిందూ శ్మశాన వాటికను కబ్జాకు యత్నం చేసిన వారిని గుర్తించి వారిపై వెంటనే పోలీసు వారు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్ డిమాండ్ చేశారు. ఎవరైతే శ్మశాన వాటిక స్థలంలో శనివారం అర్ధరాత్రి ప్రహరీని కూల్చి వేశారో వారితో తిరిగి నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామన్నారు.

జాబ్‌మేళాలో 12 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ , సీడాప్, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆధ్వర్యంలో మంగళవారం జాబ్ మేళాను స్థానిక శ్రీ టిఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ గవర్నమెంట్ ఐటిఐలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల ట్రైనింగ్ ఆఫీసర్ నాగరాజు హాజరై మాట్లాడుతు జిల్లా లోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎపి స్కిల్ డెవలప్మెంట్ డిస్ట్రిక్ట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వెంకటేష్ మాట్లాడుతూ ఇలాంటి జాబ్ మేళాలు ప్రతి నెల జిల్లా లోని ప్రతి ఒక్క నియోజకవర్గంలో జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమానికి రెండు సంస్థల ప్రతినిధులు హాజరయ్యారని 26 మంది అభ్యర్థులు హాజరు కాగా అందులో 12 మంది రూ.12వేల నుంచి రూ. 23వేల జీతంతో వివిధ కంపెనీలకికు ఎంపిక అయ్యారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది అశోక్, సురేంద్ర బాబు, రమణ, వర ప్రసాద్, స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ చౌడయ్య పాల్గొన్నారు.

ఉచిత మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

- మోడెం వీరాంజనేయ ప్రసాద్

ప్రజాశక్తి - రాయచోటి

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో భాగంగా మోడెం చిన్నప్ప చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రాయచోటి నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ప్రతి నెల వ శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు తొగట వీర క్షత్రియ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోడెం వీరాంజనేయ ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని మదనపల్లి రోడ్‌లో తన కార్యాలయంలో 23న మొదటి జాబ్ మేళా ఉంటుం దన్నారు. రాయచోటి ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జాబ్ మేళాను నిర్వహిస్తున్నా మన్నారు.హీరో, మోటో కార్ప్, డైకిన్,వింగ్ టెక్, నియోలినిక్, ఇన్ఫిలూమ్ వంటి అయిదు కంపెనీల ద్వారా నెలకు రూ.14 వేల నుంచి రూ.21 వేల జీతంతో శ్రీ సిటీ,రేణిగుంట,మంబట్టులలో పనిచేసే విధంగా అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా పదవ తరగతి, ఇంటర్,డిగ్రీ చదివిన 32 సంవత్సరాల లోపు పురుషులు, 10వ తరగతి, ఇంటర్,డిగ్రీ చదివిన 34 సంవత్సరాల లోపు స్త్రీలు, ఐటిఐ చదివిన 27 సంవత్సరాల లోపు స్త్రీ, పురుష అభ్యర్థులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గల నిరుద్యోగ యువతీ యువకులు మోడం చిన్నప్ప చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి నెల జరిగే ఈ జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆయన సూచించారు. వివరాల కోసం నిరుద్యోగ 9652285027 అనే నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

జీవన ఎరువులతో వ్యవసాయం లాభసాటి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

జీవన ఎరువులతో వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని ఎఒ నాగప్రసాద్ తెలిపారు. బొమ్మనచెరువు, కోటవారిపల్లి రైతు సేవా కేంద్రాల వద్ద మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వ హిం చారు. వ్యవసాయ అధికారితోపాటుమదనపల్లి హెచ్ఒ ఈశ్వర్ ప్రసాద్‌రెడ్డి బృందం పొలాలను పరిశీలించి రైతులకు సస్యరక్షణ చర్యల గురించి వివరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వ్యవసాయంలో రైతులు జీవన ఎరువులు తప్పక వాడాలని సూచించారు. వరి, కూరగాయల పైరులను పరిశీలించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. రబీకి సంబంధించి డిసెంబర్ 15లోగా పంటల బీమా చేసుకోవాల్సిందిగా సూచించారు. కార్యక్ర మంలో సెరికల్చర్ ఆఫీసర్ రసూల్, విహెచ్ఎ శ్రీదేవి, విఎఎ వనిత పాల్గొన్నారు.

పంటల బీమాను సద్వినియోగం చేసుకోవాలి

చిన్నమండెం : పంటల బీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శ్రీలత పేర్కొన్నారు. మంగళవారం చిన్న మండెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సకార్యక్ర మానికి హాజరైన శ్రీలత మాట్లాడుతూ మాట్లాడుతూ పంట బీమాను సద్విని యోగం చేసుకోవాలని పంటలు నష్టపోయినా బీమా ద్వారా రైతులకు ఆర్థికం గా లబ్ధి చేకూరే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులు ప్రీమియం రుసుం చెల్లించేందుకు డిసెంబర్ నెల వరకు ప్రభుత్వం గడువు ఇచ్చిందని తెలిపారు. వరి పంటకు డిసెంబర్ 31వ తేదీ వరకు ఎకరాకు 126 రూపాయలు, వేరు శనగకు ఎకరాకు 96 రూపాయలు, టమోటాకు డిసెంబర్ 15 లోపు బ్యాంకు ల్లో బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. రబీలో సాగుచేసిన ప్రతి రైతు కూడా ఇక్రాఫ్ బుకింగ్ తప్పనిసరిగా గ్రామవిఎఎల ద్వారా చేయించు కోవాల న్నారు. మామిడిలో పూత దశలో చేపట్టు సస్యరక్షణ చర్యలు, తేనెమంచు పురుగుకు ఇమిడా క్లోపిడ్ మందును పిచికారి చేయాలని సూచించారు.

వరి సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

రైల్వేకోడూరు : రైతులు వరి పంట సాగులో యాజమాన్య పద్ధతులు పాటించా లని వ్యవసాయ శాఖ అధికారి జి సుధాకర్ అన్నారు.పొలం పిలుస్తుంది కార్యక్ర మంలో భాగంగా మండలంలోని శెట్టిగుంట, యానాదిపల్లి గ్రామాలలో ఉద్యాన వ్యవసాయ సంబంధ అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లా డుతూ మంచి దిగుబడికి వరి పంటలో చివరి దుక్కిలో ఎకరాకు 20 కేజీలు జింక్ సల్ఫేట్ తప్పనిసరిగా వేయాలని సూచించారు. కాలి బాటలు ప్రతి 2 మీటర్లుకి పొలంలో పాటించడం వల్ల పురుగుల ఉధృతి తగ్గించ వచ్చునని అన్నారు. వరిలో నత్రజనిని మూడు దాపాలుగా వేయాలని, మోతదుకి మించి వాడితే చీడ పీడల ఉధృతి పెరుగుతుందని తెలిపారు. అనంతరాజుపేట ఉద్యాన పరిశోధన స్థానం సీనియర్ సైంటిస్ట్ శ్రీధర్ మాట్లాడుతూ మామిడిలో రైతులు అవసరం మేరకు పంట దశను బట్టి శాస్త్రవేత్తలు చెప్పిన విధంగా పురుగు మందులు వాడితే మంచి ఫలితాలు ఉంటాయని చెప్పారు. కార్యక్ర మంలో విహెచ్ఎ శిరీషా, విఎఎ షన్వాజ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు : రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

పుల్లంపేట : రైతులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రసాయనిక ఎరు వులను తగ్గిస్తూ సేంద్రియ ఎరువుల వినియోగంపై ఎక్కువ ఆసక్తి చూపాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీకర్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని బావికాడపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి శ్రీకర్ మాట్లా డుతూ ఈ పంట నమోదు గురించి పంటలలో మేలుకోలు గురించి రైతులకు వివరించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు బాగు చేసిన పంటలకు రసాయనిక ఎరువులకు బదులు కేంద్రీయ ఎరువులను వినియోగించుకుంటే పంట దిగుబడితో పాటు రాబడి గణనీయంగా పెరుగు తుందని రైతులకు ఆహ్వాన కల్పించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది ఐసిఆం పి ప్రభాకర్, లోకేశ్వర్‌రెడ్డి, శివ కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీయాలి : డిఇఒ

రామాపురం : విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ

ప్రజాశక్తి-రామాపురం

విద్యార్థులలోని సృజనాత్మకను, నైపుణ్యాన్ని ఉపాధ్యాయులు గుర్తించి వెలికి తీయాలని డిఇఒ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కొండవాండ్లపల్లి జడ్‌పి హైస్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్ కాంప్లెక్స్ నిర్వహి స్తున్న సబ్జెక్టులవారిగా బోధన విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది విద్యా సంవ త్సరం లో ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్‌సి చదువు తున్న విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణతతో పాటు మంచి గ్రేడిం గ్‌లో ఫలితాలు సాధించాలని అన్నారు. అందుకు అనుగుణంగా ఉపాధ్యా యులు విద్యార్థుల నైపుణ్యాన్ని గుర్తిం చి అనుగుణంగా సబ్జెక్టు వారీగా ప్రణా ళిక ఇప్పటి నుండే సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంఇఒ రామకృ ష్ణుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివి.సుధారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

లక్కిరెడ్డిపల్లె: కష్టపడి చదివి 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని డిఇఒ డాక్టర్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్థానిక ఎపి మోడల్ స్కూల్‌ను ఆయన పరిశీలించారు. ముందుగా అన్ని తరగతుల్లో వెళ్లి జరిగిన పాఠ్యాంశాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందిం చుకోవాలని మంచి సత్ప్రవర్తనతో చదివితే గొప్ప భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థుల పైన ప్రత్యేక దృష్టి పెట్టి ప్రత్యేక తరగతుల ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని వెలికి తీయాలన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ అందు బా టులో ఉందని విద్యార్థులు తనలో ఉన్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చని అన్నారు. కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుం దని పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఎంఇఒ-2 వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు మానసిక వికాసానికి సోపానాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

గ్రంథాలయాలు మానసిక వికాసానికి సోపానాలని డాక్టర్ రాధిక పేర్కొన్నారు. పట్టణంలోని సిటీఎం రోడ్డు ప్రధాన శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మహిళలకు ఆటల పోటీలు ఏర్పాటు చేశారు. గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి అధ్యక్షత వహించగా ప్రముఖ సైక్రియాట్రిస్ట్ డాక్టర్ రాధిక హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం అలవాటు చేసు కోవాలని తెలియజేస్తూ, పోషక పదార్థాలు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని, శారీరక పరిశుభ్రతను పాటించాలన్నారు. అనంతరం డాక్టర్ అలేఖ్య మాట్లా డుతూ హ్యాండ్‌వాష్‌ను పిల్లల చేత చేయించారు. పోర్డ్ లలితమ్మ మాట్లాడుతూ ఈ దేశానికి సంపద భావి భారత పౌరులేనన్నారు. కార్యక్రమంలో టిఎస్ ఎకృష్ణమూర్తి, డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు, విశ్రాంత ఉపాధ్యాయులు రెడ్డెప్ప, మహిళా డిగ్రీ కాలేజి విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠకులు, గ్రంథా లయ సిబ్బంది శిరీష, జయమ్మ పాల్గొన్నారు. **కలకడ:** విద్యార్థుల్లో ఉన్న నైపు ణ్యాన్ని వెలికి తీయడానికే ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు కలకడ శాఖ గ్రంథాలయ అధికారి అమరనాథ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్ర మైన కలకడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(తెలుగు)లో 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ప్రధానోపా ధ్యాయురాలు సరస్వతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ ముగ్గుల పోటీల వలన బాలికలలో ఉన్న నైపు ణ్యం, సృజనాత్మకత, సమయపాలన వంటివి గుర్తించడానికి ఎంతో దోహదపడ తాయని అన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బుధవారం నిర్వహిం చనున్న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు, బహుమతులను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కలికిరి:** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు వెలకట్టలేనివని ఉపాధ్యాయురాలు లక్ష్మీదేవి తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని గ్రంథాలయ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ యుపి స్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మీదేవి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ దేశానికి ఎంతో సేవ చేసిన ప్రధాన మంత్రులలో ఇందిరాగాంధీ ఒకరిగా కొనియాడారు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, లేఖన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతి ప్రధానోత్సవం జరుగునని అన్నారు. కార్యక్రమానికి ఎంపియుపి విద్యార్థులు, స్కూల్ ఉపాధ్యాయులు రామచంద్రయ్య, గీతా వాణి, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** తంబళ్లపల్లి గ్రంథాలయ 57వ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం తంబళ్లపల్లి శ్రీ సాయి విద్యా మందిర్ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో సుజనాత్మకత శక్తి వెలిగి తీయ డానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ప్రతిరోజు గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు, వార్తాపత్రికలుచదవడం అలవాటు చేసుకోవాలని గ్రంథాలయ అధికారి జిలాని భాషా పేర్కొన్నారు.

కలికిరి : మాట్లాడుతున్న మానసిక వైద్యురాలు డాక్టర్ రాధిక

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన భారత దేశ మొదటి మ హిళ మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతిని సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా పార్టీ చీఫ్ సెక్రెటరీ అమీర్ భాషా మాట్లాడుతూ భారత దేశ మాజీ ప్రధానమంత్రి, భారత రత్న, ఉక్కు మహిళ అని అన్నారు. అనేక విప్లవాత్మక ప్రాజెక్టులు, సాహసోపేతమైన నిర్ణ యాల ద్వారా దేశ సర్వతోముఖాభివృద్ధికి దోహద పడిన ఉక్కు మహిళ అని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాదర్ ఖాన్, చాంద్‌బాషా, రమణమ్మ, నాగలత, బాబా సర్దార్, ఎన్ఆర్ఐ సైపుల్లా సద్దాం, ఇమ్రాన్, ఇలియాజ్, జబీర్ పాల్గొన్నారు. **పీలేరు:** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకను పీలేరులో ఘనంగా నిర్వహిం చారు. ఎన్ఎస్‌యుఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాన్ని స్థాపించి సామాన్యులను నాయకులుగా తీర్చిదిద్ది దేశవ్యాప్తంగా అనేక మందిని ఎమ్మెల్యేలు, ఎంపీ లు, ముఖ్యమంత్రులవడానికి అవకాశాలను కల్పించారన్నారు. పేదరిక నిర్మూలనకు గరీబీ హటావో, 20 సూత్రాల పథకం, బ్యాంకుల జాతియీకరణ, రాజభరణాల రద్దు, దేశానికి అణు సాంకేతిక విప్లవానికి పునాదివేసిన ఘనత కూడా ఇందిరా గాంధీదే అని అన్నారు. కార్యక్రమంలో అఖిల్, లోకేష్, శివ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన 'మురికినాటి'

ప్రజాశక్తి-రాయచోటి

రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం టిడిపిరూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను మంత్రి తో మాట్లాడి నట్లు ఆయన తెలిపారు. అనంతరం మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించినట్లు ఆయన తెలిపారు.

పనుల్లో నాణ్యత తప్పనిసరి

ప్రజాశక్తి-రామసముద్రం

ప్రభుత్వం చేపట్టే పనుల్లో నాణ్యత తప్పనిసరని పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ చిత్తూరు జిల్లా ఇఇ, మదనపల్లి క్వాలిటీకంట్రోల్ డిఇ భాస్కర్ పేర్కొన్నారు. మంగ ళవారం రామసముద్రం మండలంలోని ఆర్.నడింపల్లి సమీపంలోని వాలీశ్వర స్వామి కొండ, చెంబకూరు వద్ద గట్టు వెంకటరమణ స్వామి ఆలయాలకు వేస్తున్న రోడ్ల పని తీరు ను పరిశీలించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ వాలీశ్వర స్వామి కొండకు రెండు కోట్లు రూపా యలతో రోడ్డు పనులు జరుగుతున్నట్లు తెలిపారు. గట్టు వెంకటరమణ స్వామి గుడికి రూ.80 లక్షలతో రోడ్డు పనులు చేస్తున్నట్లు చెప్పారు. నాణ్య తలో ఎక్కడ రాజీపడే ప్రసక్తే లేదని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ శివప్ర సాద్, జెఇ నిరంజన్‌రెడ్డి, కృష్ణంరాజు యాదవ్, నాగరాజ్ యాదవ్ పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు కల్పిస్తాం : ఎపిఒ

ప్రజాశక్తి-వీరబల్లి

ఫీల్డ్ అసిస్టెంట్లతో మాట్లాడుతున్న ఎపిఒ నాగరాజ

మండలంలోని అన్ని గ్రామాలలో కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పిస్తా మని ఎపిఒ నాగరాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఉపాధి హామీ పథకం కార్యాల యంలో టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులు కల్పించే అంశంపై చర్చించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు కూడా తమకు పనులు కల్పిం చాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు లేదా గ్రామ సచివాలయం ఉపాధి కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వాలని తెలిపారు. ఉపాధి హామీ కింద సాక్‌పిట్‌లు చేపట్టడం, పశువులకు సంబంధించి పశువులపాక పనుల నిర్మాణం పనులు చేపట్టడం, రైతులు తమ పొలంలో ఉపాధి హామీ కింద పశుగ్రాస పెంపకం, అంశాలపై చర్చించారు. జాబ్‌కార్డు కలిగిన వారందరికీ ఏడాదిలో 100రోజుల పని దినాలను కల్పించాలన్నారు. నూతన హౌసింగ్ మంజూరు అయిన లబ్దిదారులకు గృహ నిర్మాణాన్ని బట్టి పనిదినాలు వేయాలని సూచిం చారు.కార్యక్రమంలో ఎపిఒనాగరాజ్, సిసి ఆంజనేయులు, ఉపాధి, ఫీల్డ్ సెంట్లు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

హ్యాండ్ బాల్ పోటీలకు కోన విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కలకడ

జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కోన విద్యార్థులు ఎంపి కైనట్లు ప్రధానోపాధ్యాయులు మోడం చెంగల్‌రాయుడు తెలిపారు. మండలంలోని కోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జాతీయస్థాయి హ్యాండ్ బాగ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అండర్-14 విభాగంలో నవంబర్ 25 నుంచి 29 వరకు చత్తీస్‌ఘడ్‌లో జరిగే జాతీ యస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో కోన హైస్కూల్ విద్యార్థులు సాయినాథ్, మోక్షిత ఆడనున్నారు. అక్టోబర్ 26 నుంచి 28 వరకు తెనాలిలో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. కోన ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న ఫిజికల్ డైరెక్టర్ ఝాన్సీరాణి హ్యాండ్ బాల్ పోటీలకు కోచ్‌గా నియమితులయ్యారని తెలి పారు. జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను, రాష్ట్ర స్థాయికోచ్‌గా ఎంపికైన పీడీని ఉపాధ్యాయులు అభినందించారు.

రెడ్డయ్య మృతదేహానికి నివాళులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అనారోగ్యంతో మృతి చెందిన కమ్యూనిస్టు నాయకుడు, యోగా మాస్టర్ టి.రెడ్డయ్య మృత దేహానికి మంగళవారం పట్టణ ప్రముఖులు నివాళులు అర్పించారు. రెడ్డయ్య అంత్యక్రియల్లో కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని వీడ్కోలు పలికారు. నివాళులు అర్పించిన వారిలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి, అన్నమయ్య జిల్లా సిపిఐ కార్యదర్శి పిఎల్ నరసింహులు, రాజంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ నాసరుద్దీన్, సీనియర్ అడ్వకేట్ గిరి చంద్రారెడ్డి, నాగిరెడ్డిపల్లి పంచా యతీ మాజీ సర్పంచ్ భూమన శివశంకర్ రెడ్డి, ముజఫర్ అహ్మద్, సిపిఎం నాయ కులు చిట్వేలి రవికుమార్, మహేష్, దేవర, ఏ.ప్రభాకర్ నాయుడు, నలికిరి రెడ్డయ్య, వెంకటేష్, ముద్రపల్లి కుమార్ ఉన్నారు.

షెడ్లు, బంకుల నిర్మాణానికి అనుమతిలేదు : ఇఒ

ప్రజాశక్తి-బి.కొత్తకోట: ఆలయ మాన్యంలో షెడ్లు, బంకుల నిర్మాణానికి అనుమతులు లేవని దేవాదా య శాఖ ఇఒ మునిరాజు పేర్కొన్నారు. పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయం భూమిలో వ్యాపారం చేసుకునేందుకు అక్రమంగా బంకులు నిర్మిస్తు న్నారనే ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. దేవాదాయ శాఖ భూమిలో షాపులు, బంకులు ఏర్పాటు చేసుకునేందుకు తాము ఎవరికి అనుమ తులు ఇవ్వలేదన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల కొరకు మాత్రమే వినియోగిస్తామని చెప్పారు. ఆంజనే యస్వామి మాన్యంలో ఎవరైనా ఆక్రమించుకున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కడప పెద్దదర్గాను సందర్శించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బి.కొత్తకోట



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ద్వారకనాథ్‌రెడ్డి

కడప అమీన్ పీర్ పెద్ద దర్గాను తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి మంగళవారం సందర్శించారు.ఉరుసు ఉత్స వాలలో భాగంగా దర్గాలో గంధం, చాదర్ సమర్పించి దర్గా మత పెద్దలు మౌలానా ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, సామరస్య భావనతో అందరూ కలసిమెలసి ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి ఏడాది కడప అమీన్ పీర్ పెద్ద దర్గాలో ఉరుసు మహోత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతాయని అన్నారు.

క్రైం కార్నర్

జెసిబి, ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని టంగుటూరు సమీపంలోని చెయ్యేరులో అక్రమంగా జెసిబి లతో ఇసుకను తరలిస్తున్న రెండు జెసిబిలు, 5 ట్రాక్టర్లను పెనగలూరు ఎస్ఐ రవిప్రకాశ్‌రెడ్డి స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం నందలూరు పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి, చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

మదనపల్లెలో కొత్త తరహాలో చోరీలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె పట్టణంలో దొంగలు కొత్త తరహాలో చోరీలకు పాల్పడుతూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నారు. ఇళ్ల తలుపులకు బిగించిన ఖరీదైన తాళాలను మాత్రమే చోరీ చేస్తున్నారు. ఈ చోరీలు ఎక్కువగా పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీ, రెడ్డెప్ప నాయుడు కాలనీ, సొసైటీ కాలనీ, ప్రశాంత్ నగర్‌లో జరుగుతున్నాయి. సోమవారం రాత్రి దొంగలు పడి సుమారు పది ఇళ్లలో తలుపులకు బిగించిన తాళాలను మాత్రమే చోరీ చేసి కొత్త తరహా దొంగతనాలకు తెరలేపుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు మంగళవారం ఉదయం టూ టౌన్ పోలీసులు దొంగలు చోరీలకు పాల్పడిన ఇళ్లను పరిశీలించారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ రామచంద్ర తెలిపారు.

బొలెరో ఢీకొని రైతుకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

బొలెరో వాహనం ఢీకొని రైతు తీవ్రంగా గాయపడినట్లు ఎస్ఐ వెంకట సుబ్బయ్య తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. రామసముద్రం మండలం, నారేవారిపల్లికి చెందిన రైతు రామచంద్ర(40)మంగళవారం ద్విచక్ర వాహనంలో వ్యవసాయ బోరు వద్దకు వెళుతుండగా మార్గ మధ్యంలోని కాప్పల్లి వద్ద బొలెరో వాహనం వచ్చి ఢీకొట్టినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రున్ని స్థానికులు మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారని అన్నారు. ప్రథమ చికిత్స అనంతరం బాధితుని పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబీకులు రైతును తిరుపతి రుయాకు తరలించారు. ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

బైక్ ఢీకొని మరో రైతుకు..

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : రైతును బైక్ ఢీకొనడంతో తీవ్రంగా గాయ పడ్డాడు. ముదివేడు పోలీసుల కథనం మేరకు..పుంగనూరు మండలం, చంద్ర మాకులపల్లి పంచాయతీ, ఒంటి మిట్టకు చెందిన రైతు శ్రీనివాసులు నాయుడు అంగళ్లు సమీ పంలోని నర్సరీలో టమోటా నారు కొనుక్కునేందుకు బైక్‌లో వెళ్లాడని తెలిపారు. నందిరెడ్డిగారిపల్లి వద్ద రోడ్డు దాటి నరసరీకి వెళుతుండగా ఓ స్కూటరిస్టు వేగంగా వచ్చి రైతు ను ఢీకొట్టి వెళ్లిపోయాడని అన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ రైతును స్థానికులు మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించి నట్లు తెలిపారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముదివేడు పోలీసులు తెలిపారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కుటుంబ సమస్యలతో ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో చేరాడు. బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకు.. చౌడేపల్లె మండలం, బోయకొండకు చెందిన సిద్ధప్ప కుమారుడు రవి కుటుంబ సమస్యలు, అనారోగ్యం కారణంగా తీవ్ర మనస్థాపం చెందాడని అసన్నారు. ఇంటిలో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డా డని తెలిపారు. గమనించిన తల్లిదండ్రులు బాధితుడిని 108లో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.